క్లుప్తంగా

ప్రాథమిక పాఠశాల విద్యే కీలకం



వివిధ ప్రశ్నలడిగి విద్యార్థుల విద్యాసామర్థ్యాలు పరిశీలిస్తున్న ఎంఈవో సింహాచలం

బలిజిపేట: విద్యార్థి దశలో ప్రాథమిక పాఠశాల విద్యే కీలకమని, ఇదే విద్యార్థుల బంగారు భవితకు పునాది వేస్తుందని ఎంఈవో సామల సింహాచలం అన్నారు. మండలంలోని వెంగాపురం ప్రాథమిక పాఠశాలతో పాటు, బర్లి గ్రామ యూపీ పాఠశాలను ఆయన శనివారం సందర్శించి, అక్కడి రికార్డులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల బోధనా తీరు, మధ్యాహ్న భోజనం పథకం అమలు, విద్యార్థుల విద్యాసామర్థ్యాలు పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని, వారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలన్నారు. చదువులో వెనకబడిన విద్యార్థుల విద్యాప్రగతిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే జగనన్న గోరుముద్ద పథకం కింద ప్రతిరోజూ మెనూ ప్రకారం వంటలు చేసి, విద్యార్థులకు పెట్టాలన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం



సర్వీస్ చేసి, వాలీబాల్ పోటీలు ప్రారంభిస్తున్న ఎస్ఐ రాజేష్

సీతానగరం: క్రిస్మస్ పండగ సందర్భంగా మండలంలోని పెదబోగిలి గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ ఎం.రాజేష్ మాట్లాడుతూ క్రీడలతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఆటలో గెలుపోటములు సహజమని, ప్రతీ క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తి కనబరచాలన్నారు. అనంతరం స్కూల్ గ్రౌండ్‌లో వాలీబాల్ సర్వీస్ చేసి, పోటీలను ఎస్ఐ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ జె. తేరేజమ్మ, ఉపసర్పంచ్ అరవింద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ధాన్యంగింజ కొనుగోలు చేస్తాం



రైస్‌మిల్లును పరిశీలిస్తున్న తహసీల్దార్ రమణ

సీతానగరం: ప్రతీ రైతు దగ్గరున్న ప్రతీ ధాన్యం గింజ కొనుగోలు చేస్తామని తహసీల్దార్ ఎన్వీ రమణ తెలిపారు. మండలంలోని బూర్జ, తామరఖండి గ్రామాల్లోని రైస్‌మిల్లులను ఆయన శనివారం సందర్శించి, అక్కడి ధాన్యం నిల్వలు, మిల్లింగ్ విధానం, బియ్యం దిగుబడిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే రైతుల దగ్గర నుంచి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులెవరూ దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. మిల్లు యజమానులు బ్యాంకు గ్యారంటీలు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో వీఆర్వో జాగాన దామోదరనాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ కళావతి

సీతంపేట: స్థానిక గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినులకు బైజూస్ ట్యాబ్‌లను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎ.కళావతి మాట్లాడుతూ, విద్యార్థులు ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకుని బాగాచదువు కోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బృందావతి, హెచ్‌ఎం లిల్లీరాణి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో ప్రతిభ కనబరచాలి



క్రీడా దుస్తులతో విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు

పాలకొండ రూరల్: విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో మరింత ప్రతిభ కనబరచాలని భాసూరు సర్పంచ్ ఎస్.మల్లేశ్వరమ్మ అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన ముంజేటి మన్మథరావు సమకూర్చిన క్రీడా దుస్తులు, కిట్లను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం వీవీ రాజు మాట్లాడుతూ, ఇటీవల రాష్ట్ర స్థాయి అండర్ - 14 కబడ్డీ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థినులు బంగారు పతకం సాధించారని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్.గురువినాయుడు, తదితరులు పాల్గొన్నారు.



సీతానగరం: స్వామి వారిని దర్శించుకున్న బొబ్బిలి డీఎస్పీ శ్రీధర్‌బాబు దంపతులు



పార్వతీపురం టౌన్: మండల కేంద్రంలోని ఆలయంలో ప్రత్యేకాలంకరణలో సత్యనారాయణస్వామి

ఏకాదశి శోభ

ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని, ఆలయాలు భక్తులతో శనివారం కిటకిటలాడాయి. వేకువజామున పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు దైవదర్శనానికి ఆలయాల్లో బారులుతీరారు. ప్రత్యేకాలంకరణలో కొలువైన స్వామి వారిని దర్శించుకుని, విశేషపూజలు, అభిషేకాలు, అర్చనలు చేశారు. ఇదేరోజున ముక్కోటి దేవతలు భూలోకం వచ్చి, శ్రీమహావిష్ణువును పూజించారని పురాణాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో వైకుంఠ ఏకాదశి నాడు ఉత్తరద్వారం గుండా విష్ణుమూర్తి దర్శనం చేసుకుంటే మూడుకోట్ల దేవతల దర్శన ఫలం వస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. - సాక్షి నెట్‌వర్క్.



బలిజిపేట: మండల కేంద్రంలోని వేంకటేశ్వరాలయంలో పూజలందుకుంటున్న స్వామి వారు



పార్వతీపురం టౌన్: సంగంవలసలో పూజలు చేస్తున్న మహిళలు



సీతానగరం: బూర్జలో శ్రీకృష్ణ మందిరంలో భక్తుల పూజలు



పార్వతీపురం టౌన్: పూజలందుకుంటున్న వేంకటేశ్వరస్వామి



పార్వతీపురం టౌన్: పార్వతీపురం వేంకటేశ్వస్వామి ఆలయంలో గరుడ వాహనంపై దర్శనమిస్తున్న స్వామి వారు



సీతానగరం: లచ్చయ్యపేట లక్ష్మీతిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద క్యూలైన్‌లో భక్తులు



సీతానగరం: వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రసాదాలతో భక్తులు



పార్వతీపురం టౌన్: వేంకటేశ్వరాలయ ఉత్తరద్వారం వద్ద దైవదర్శనానికి క్యూ కట్టిన భక్తులు

గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

- ఐటీడీఏ పీవో విష్ణుచరణ్



మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో విష్ణుచరణ్

సాలూరు: మున్సిపాలిటీలోని జగనన్న కాలనీ గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఐటీడీఏ పీవో విష్ణుచరణ్ అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో హౌసింగ్ అధికారులు, సంబంధిత సిబ్బందితో జగనన్న కాలనీ గృహ నిర్మాణాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ లబ్ధిదారుడితో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయించాలన్నారు. నిర్మాణాలకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను లబ్ధిదారులకు వివరించాలన్నారు. విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జయరాం తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వినియోగదారుల దినోత్సవం



రాధను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీనివాసమూర్తి తదితరులు

సాలూరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా వినియోగదారుల జిల్లా డైరెక్టర్ బలగ రాధ వినియోగదారుల చట్టాలపై అవగాహన కల్పించారు. డబ్బులు పెట్టి కొనుగోలు చేసిన వస్తువు ద్వారా ప్రతిఫలం పొందే ప్రతీ వినియోగదారుడికి ఉంటుందన్నారు. కొనుగోలు చేసిన వస్తువుల బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని, వస్తువు వివరాలను కూడా సరిచూసుకోవాలన్నారు. అనంతరం కళాశాల సిబ్బంది ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సన్మానం



గెడ్డలుప్పిలో రైతులను శాలువాలతో సత్కరిస్తున్న జిల్లా హెల్త్ ప్రోగ్రాం అధికారి జగన్మోహనరావు

సీతానగరం: జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకుని, మండలంలోని బుడ్డిపేట, గెడ్డలుప్పి గ్రామాల్లోని రైతులను జిల్లా హెల్త్ ప్రోగ్రాం అధికారి తెర్లి. జగన్మోహనరావు శనివారం సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతే రాజు అని, దేశానికి వెన్నెముక రైతు అని, దేశ ప్రజలకు అన్నం పెడుతున్న అన్నదాతను మనమంతా గౌరవించుకోవాలని, అది మన బాధ్యతగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గెడ్డలుప్పి సర్పంచ్ అల్లు తిరుపతిరావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా 'ఆడుదాం ఆంధ్రా'



మాట్లాడుతున్న నగరపంచాయతీ కమిషనర్, ఎంపీడీఓ, తదితరులు

- నగర కమిషనర్ సర్వేశ్వరరావు

పాలకొండ రూరల్: క్రీడా ప్రతిష్ట ఇనుమడింపజేసేలా 'ఆడుదాం ఆంధ్రా' పోటీలను పక్కాగా నిర్వహిద్దామని నగరపంచాయతీ కమిషనర్ ఎస్. సర్వేశ్వరరావు అన్నా రు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పట్టణ పరిధిలోని తొమ్మిది సచివాలయాల సిబ్బంది, వలంటీర్లతో సమావేశమయ్యారు. నియోజకవర్గ, మండల క్రీడా నిర్వాహకులు వి.పుష్పనాథం, ఆర్.రాములు క్రీడల నిర్వహణపై అవగాహన కల్పి ంచారు. ఈ సందర్భంగా కమిషనర్ సర్వేశ్వరరావు మాట్లాడుతూ, ఈ నెల 26 నుంచి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్, తదితర క్రీడాంశాలపై పోటీలు నిర్వహిస్తామని, దాదాపు 150 జట్లు తలపడనున్నా యని చెప్పారు. ఆదివారం ఉదయం 8 గంటలకు స్థానిక యాలంకూడి నుంచి సీతంపేట రహదారిలో 5 కిలోమీటర్ల పరుగు కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ దొంక త్రినాథు లు, డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ శ్యాంబాబు, మండల విద్యాశాఖాధికారి కె.సోంబాబు, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీకి సహకరించండి

భామిని: జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై నిర్వహించనున్న సామాజిక తనిఖీకి ఉపాధి సిబ్బంది, ప్రజాప్రతినిధులు సహకరించాలని ఎంపీడీఓ జె.ఉమామేశ్వరి కోరారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 2022 - 23లో చేపట్టిన ఉపాధి పనుల రికార్డులు సోషల్ ఆడిట్ బృందానికి అప్పగించాలన్నారు.
పంచాయితీ వారీగా ఉపాధి మస్తర్లు, రికార్డుల కాపీలను వారికి ఇవ్వాలని సూచించారు. సమావేశంలో ఎస్ఆర్‌పీ తిరుపతిరా వు, ఈసీ దోల రమణమూర్తి, ఏపీఓ ఈ.తులసీదా స్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

రహదారి నిర్మాణానికి భూమిపూజ

జియ్యమ్మవలస: మండలంలోని టీకే జమ్ము నుంచి పల్లపుసిరిపి, నడిమిసిరిపి గ్రామాలకు రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి శనివారం భూమిపూజ చేశారు. టీకే జమ్ము నుంచి పల్లపుసిరిపి కిలోమీటరు రహదారి నిర్మాణానికి రూ.57 లక్షలు, పల్లపుసిరిపి నుంచి నడిమిసిరిపి వరకు కిలోమీటరు రోడ్డు నిర్మాణానికి రూ.64 లక్షలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులను ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



బాధితుడికి లక్ష రూపాయల చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కళావతి

వీరఘట్టం: సీతంపేట మండలం కోడిశ గ్రామానికి చెందిన నిమ్మక కృష్ణ క్యాన్సర్‌తో బాధపడుతుండడంతో వైద్య చికిత్సల కోసం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన లక్ష రూపాయల చెక్కును ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి వండవ క్యాంప్ కార్యాలయంలో శనివారం అందజేశారు. కృష్ణ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం కావడంతో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆమె సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి సాయం అందేలా కృషి చేశారు. ఈ సందర్భంగా బాధితుడు కృష్ణ మాట్లాడుతూ, ఎమ్మెల్యే కళావతి, ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కుండంగి సింహాచలం, బిడ్డిక రవి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ దర్శనం

గరుగుబిల్లి: విజయవాడ ఇంద్రకీలాద్రి నుంచి విచ్చేసిన శ్రీదుర్గామల్లేశ్వర స్వామివారి ధర్మప్రచార రథం శనివారం మండలంలోని తోటపల్లి వేంకటేశ్వరస్వామివారి ఆయలానికి చేరుకుంది. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి దుర్గామల్లేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

శరవేగంగా అభివృద్ధి పనులు

పాలకొండ రూరల్: మండలంలో వివిధ అభివృద్ధి పనులను శరవేగంగా చేపడుతున్నారు. జంపరకోట పంచాయతీ పరిధి వంతవాడ వై జంక్షన్ నుంచి బర్న గిరిజన గ్రామం వరకు సీసీ రహదారి పనుల కు సర్పంచ్ ఆరిక వెంకటేష్ శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జనార్దనరా వు, ఎంపీటీసీ సభ్యురాలు నిమ్మక దుర్గమ్మ, నారాయణరావు తదితరులున్నారు. లుంబూరులో రూ. 12 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు.. గరుగుబిల్లిలో రూ. 8 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రైనేజీ పనులకు సర్పంచ్ తిర్లంగి ఉపేంద్రకుమార్ శంకుస్థాపన చేశారు. యరకారాయపురంలో వీధి కాలువ ల పనులను సర్పంచ్ బి.పరిమళ ప్రారంభించారు.



గరుగుబిల్లిలో డ్రైనేజీల నిర్మాణం

వైఎస్సార్ సీపీ మండల యువజన విభాగాల అధ్యక్షులు వీరే..



ఎస్.జయసింహ, బి.సత్యప్రసాద్, ఎస్.నారాయణరావు, జి.శాంతేశ్వరరావు

సాలూరు: నియోజకవర్గానికి సంబంధించి, వైఎస్సార్ సీపీ మండల యువజన విభాగాల అధ్యక్షులను పార్టీ అధిష్టానం నియమించింది. ఇదే విషయమై తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి శనివారం ఓ ప్రకటన విడుదలైంది. సాలూరు మున్సిపాలిటీకి బవిరెడ్డి సత్య ప్రసాద్, సాలూరు మండలానికి సంగంరెడ్డి జయసింహ, పాచిపెంట మండలానికి సనపతి నారాయణరావు, మెంటాడ మండలానికి గేదెల శాంతేశ్వరరావును నియమించారు.

ఎన్నికల నిర్వహణపై అవగాహన సదస్సు



ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పిస్తున్న ఈవోపీఆర్‌డీ కుమారవర్మ

సీతానగరం: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలంతా సహకరించాలని ఈవోపీఆర్‌డీ కె.కుమారవర్మ కోరారు. మండలంలోని వెంకటాపురం, బూర్జ, కృష్ణారాయపురం గ్రామాల్లో వీఆర్‌వోలు, బీఎల్‌వోలతో కలిసి ఆయా గ్రామాల్లోని రామమందిరాల వద్ద వివిధ రాజకీయ పార్టీ నేతలతో కలిసి ఎన్నికల నిర్వహణపై అవగాహన సదస్సులు శనివారం నిర్వహించారు. బూర్జ జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారం తప్పనిసరన్నారు. ఓటర్లంతా ప్రశాంత వాతావరణంలో ఓటుహక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు జరగాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జి.దాసు, ఎంపీటీసీ జి.చిన్నంనాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు టి.సూరపునాయుడు, వీఆర్‌వో జె.దామోదరనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతిలో శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యం



వివిధ ప్రశ్నలడిగి విద్యార్థుల విద్యాసామర్థ్యం పరిశీలిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి సత్యనారాయణ

- జిల్లా పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ

సీతానగరం: పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి, ఉన్నత పాఠశాలల ప్రత్యేకాధికారి బలివాడ సత్యనారాయణ సూచించారు.

శనివారం మండలంలోని బూర్జ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన అక్కడి ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, పాఠశాల రికార్డులు, విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు అందిస్తున్న విద్యాబోధనను పరిశీలించారు. విద్యార్థుల చదువుతో పాటు వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి తెలిపారు. నాణ్యమైన విద్యనందించాలని, చదువులో వెనకబడిన విద్యార్థుల విద్యాప్రగతిపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. రానున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అందరూ ఉత్తీర్ణత సాధించేలా చూడాలన్నారు.

26 నుంచి ఉపాధి గ్రామసభలు

గుమ్మలక్ష్మీపురం: ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీలపై గ్రామ పంచాయతీ స్థాయిలో ఈనెల 26 నుంచి గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఏపీఓ శివరామక్రిష్ణ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల 26న చాపరాయి బిన్నిడి, నెల్లికిక్కువ, ఇరిడి, గుమ్మలక్ష్మీపురం పంచాయతీల్లో, 27న బాలేసు, రాయగడ జమ్ము పంచాయతీల్లో, 28న దుడ్డుఖల్లులో, 29న వనకాబడి, 30న తాడికొండ, జర్న, చిన గీసాడలలో, 2024 జనవరి 2న బీరుపాడులో, 3న లక్క గూడ, గొయిపాకలలో, 4న ఎల్విన్‌పేట, కేదారిపురం, దుమ్మంగిలలో, 5న చెముడుగూడ, కొండవాడలలో, 6న లుంబేసులో, 7న పి.ఆమిటిలో, 8న వంగర,మండ, నోంద్రుకోనలలో, 9న పెదఖర్జ, రెల్లలలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు.